# "లాస్ట్ లెటర్"

—యస్. వి. సత్యనారాయణ

డియర్ చంద్రా!

చల్లని వెన్నెలని ప్రపంచానికి పంచే ప్రశాంతమైన చంద్రుడుకూడా మోసంచేసి చీకటిని ప్రసరిస్తూ జగత్తును చీకటిమయం చేస్తాడంటే ఎవరైనా నమ్ముతారా......

నేను మాత్రం నమ్ముతాను...

నాకానమ్మకం కలిగించింది నువ్వే చంద్రా నువ్వే...ఇన్నాళ్లూ నిన్ను తలచుకున్నప్పుడల్లా...నీ పెదాల తీయనిసంగీతాన్ని మోసుకునివచ్చి, నాచెవుల్లో గింగురుమనిపించి, నామేను పులకింపచేసి నా పెదాల నుంచిమధురంగా చంద్రా అని పలికించిన ఈచల్లనిగాలి ఇప్పుడు ఎంతభయంకరంగా, బరువుగా వీస్తుందో చూడు...! ఈ ఘోరమైన గాలిలోపల మాధుర్యం వీచేతీయని గీతసంగీతానికి బదులుగా ఎన్నో భీకరమైనధ్వనుల్ని, ఆహాకారాల్ని రోదనల్ని వింటూ కూర్చున్నానిప్పుడు

నిర్జీవమై శిధిలమైన విశాల భవనంలాగా ఏకాంతంలో చుక్కల్ని లెక్కబెడుతూ కూర్చున్న నన్ను ఒంటరితనం ఎంతగా పీడిస్తుందో నీకేం తెలుసు చంద్రా...

క్షణక్షణం నన్నెందుకిలా శిక్షిస్తున్నావ్ చంద్రా?! ఎంత మరవాలని ప్రయత్నించినా మరుపురాకుండా నాకళ్ళల్లో మెదులుతూ ఉన్న నీ ఆకారపు ఊహారేఖలు నామదిలో రేపుతున్న ఆవేదనా జ్వాలల్లో ఎంతకాల మిలా మాడిపోతూ ఉండాలి చంద్రా...?

రెండు సంవత్సరాలకు ముందు నీకిలా 'లాస్ట్ లెటర్' రాయాల్సి వొస్తుందని మనల్ని పుట్టించిన బ్రహ్మదేవుడు దిగివొచ్చి చెప్పినా నమ్మే వాళ్ళమా మనం?

లేదు...

జీవితాంతం కొమ్మా రెమ్మా పెనవేసుకుని ఉండేట్టు కలిసి ఉంటామని, మనమైత్రీ బంధానికి కులాలు, ఆస్తులు, అంతస్తులు వంటి సంకుచిత భావాల మూఢవిశ్వాసాల అడ్డుగోడలు ఆడ్డుకేలేవనీ, కేవలం 'అనురాగం' మనల్నిలా దగ్గరికి చేర్పించదని...ఇంకా దగ్గరికిచేర్చుతూనే ఉంటుందని మనం నిర్మించుకున్న మధురమైన స్వప్నాల నందనవనాలు ఏమైనాయి...

అప్పుడు...ప్రతిరోజు ప్రొద్దునే నేకనబడకపోతే తల్లడిల్లిపోయేదానివే...కాని ఇప్పుడు...నన్ను పూర్తిగా మరచిపోయినట్లు నటించగలుగుతున్నావంటే...ఎంత రాయిగుండె నీది...

అమృత వర్షాలకు కురిపించిన నీ నిర్మలమైన హృదయంలో ఇంత పాషాణాన్ని ఎలా నింపుకున్నావ్ చంద్రా!

సంఘమా...?పెద్ద వాళ్ళ బెదిరింపులా...?

కేవలం సంఘంచేత, ఈ సంఘానికి ప్రతిరూపాలుగా నటించాలనుకుంటున్న నీపెద్దవాళ్ళ బెదిరింపుల చేత, భయం చేత భయపడేంతటి పిరికి దానివను కోలేదు చంద్రా...

కుటుంబ గౌరవం...వంశప్రతిష్ట పరువు...ఎవడో మూర్ఖుడు ప్రవేశపెట్టెడా మాటల్ని...

అవే నిన్ను భయపెట్టి, బాధపెట్టి చిత్రహింసలు పెట్టి...పవిత్రమైన మనప్రేమని, ఎన్నడూ వీడరాని అనురాగబంధాన్ని చీల్చేసి ఇలా ఆవేదనలోకి...

స్త్రీవికాబట్టి నీభవిష్యత్తుకోసం నీపై ఈలోకం మోస్తున్న సిందల్నించి తప్పించుకోవటంకోసం, కుటుంభచరిత్ర కోసం...నన్ను ఈ విధంగా అధఃపాతాళానికి నెట్టివేసి నా...ప్రేమను మంటకలిపి...నా హృదయాన్ని కాలుస్తోవుంటే ఎలా భరించను చంద్రా...?

నన్ను మరచిపో...అంటూ రాసిన నీచివరి ఉత్తరాన్ని చూసి ఎంత కుమిలిపోయానో...నీకెలా అర్థం చేయించ గలను...

దయచేసి నన్నుకలుసు కోవటానికి ఎలాంటి ప్రయత్నాలూ చేయకండి అనిబ్రాయగలిగావే...

[తరువాయి 18వ పేజీలో]

# "లాస్ట్ లెటర్"

[7వ పుట నుండి]

అంతసులభంగా నానించి తప్పించుకోవాలనుకున్నావా చంద్రా? నన్ను...తప్పించుకోగలవ్. కానీ. మానసికంగా నీ కెంతదగ్గరికొస్తున్నానో నీకేం తెలుసు చంద్రా...! మనుషులు దూరంగా వుంటే మనస్సులు దగ్గరవుతూ ఉంటారనేనగ్న సత్యాన్ని ఇప్పుడు ఎంతో బాగా అవగాహన చేసుకున్నాను చంద్రా

ఒంటరిగా కూర్చుని ఆలోచిస్తో వుంటే ఆ 'ఆలోచనా సముద్రం' లోంచి నా...చంద్ర బయటకొచ్చి నన్ను నవ్విస్తో, కవ్విస్తో వుంటే ఆ తన్మయత్వంలో ఎంతసేపు అలా కూర్చుండిపోతానో...నాకే తెలీదు చంద్రా....

నా చుట్టూరా ఉన్న పరిస్థితులు ప్రశాంతతనిపరిచి, ఆపచ్చదనం మీద కూర్చోబెట్టి 'నీ ఆలోచనలతో' నన్ను మధురలోకాల్లో విహరింపచేస్తూ, చల్లగా గాలి మెల్లిగా వీస్తో వుంటే కలలు విరిసిన కోరికలోని సజీవమైన చివరి ఆశానన్ను బ్రతికిస్తోవున్న ఆ అవ్యక్తమైన హాయిని నీదగ్గరికెలా తెలియజేయగలను చంద్రా...

ఇన్నాళ్ళకు ఇలా 'లాస్ట్ లెటర్' ఒకటి రాయాలనిపించి, ఎంత నిగ్రహించుకోవాలనుకున్నా, వినని 'మనస్సు' రాయిస్తున్న ఈ 'లెటర్' లో అన్నీ ప్రశ్నల వర్షాతే కురుస్తున్నాయ్ కదూ చంద్రా...నాకు తెలుసు చంద్రా...ఇవన్నీ. సమాధానందొరకని శేషప్రశ్నలే ననీ... అయినా ఈ ఉత్తరం నీనించి జవాబును ఆశించి వ్రాస్తున్నది మాత్రం కాదు చంద్రా!...నాకు తెలుసు నీనించి జవాబురాదనీ... అయినా నీమస్తిష్కకుహర ద్వారాలను ఆ వేదనరగిలిస్తోవుంటే...ఆ వేడిలోంచి వెలువడే అశ్రుకణాల అవిరిమాత్రం నీలోని బాధని మోసుకుని వొచ్చినా గుండెకు అందిస్తుందనీ.

రెండేళ్ళ తరువాత కూడా నా చంద్ర నాపై వెన్నెలనే ప్రసరిస్తోందనీ, ఆ వెలుగులోనే నభివృద్ధివైపునే సాగిపోతున్నాననీ, నానించి దాటిపోతోన్న ప్రతిక్షణం ఊహాల్లో నిన్ను నీచిరునవ్వును చూస్తోందనీ నీకు తెలియజేయడం కోసం...

నన్నిలా మోసంచేసి...ఇలా. చీకటిలోకి నెట్టివేసిన నీపై ఒక్కోసారి ఎంతో కోపం ...కసి...పుడుతోవుంటాయి. కాని వాటిని వెంట వెంటనే ఓవర్ టేక్ చేస్తూవస్తోన్న నాచంద్రా అనురాగం... ఆప్యాయత...ఆత్మీయత...నా మనస్సును గాయపరుస్తూ నన్నిలా అశక్తున్ని చేస్తోవస్తోన్నాయి చంద్రా...

ఆ మౌనాని గాయంతో... ఆ వేదన వేడితో ...మానసిక వ్యథతో...కొన్నాళ్ళు పిచ్చివాడిలాగా మారిన నాచుట్టూ చీకటి ఆక్రమించుకుని, దారి తెలియని అగమ్యపరిస్థితుల్లో చిక్కుకొని అలమటించిపోతున్న రోజుల్లో... ఒక ఏడాదిక్రితం...నా జీవితంలో వెలుగును నింపేందుకు ఒకజ్యోతి వెలిగింది ఆజ్యోతి ప్రసవించే స్వర్గప్రకాశంలోని మెల్లి మెల్లిగా ప్రశాంతత చోటు చేసుకోసాగింది. ఆ నన్ను పునర్జీవితుణ్ణి చేసిన ఆ చిరునవ్వుల మధుర రూపిణి 'శాంతా కుమారి'

ఒకవేళ 'శాంతి' నాహృదయంలో అడుగు పెట్టకపోతే ఎడారిమయమైపోయే నాజీవితం గురించి ఎప్పుడైనా ఆలోచించేవా...ఆవేదనల అలలతాకిడికి తట్టుకోలేక ఎలాకొట్టుకుపోయేదో నువ్వే ఆలోచించుకో...

శాంతితో పరిచయమై, మనస్సులు విప్పుకుని యాంత్రికంగానే మాట్లాడుకుంటున్న ఆ ఆరంభదశలో ఆమెని ఎంత అనుమానించానో తెలుసా...ఒకవేళ 'శాంతి' కూడా నీలాగే మోసంచేసి...ఒక గాయంనుంచి కోలుకుంటున్న నా మనస్సుమీద మరోగాయాన్ని చేసి పారిపోతోవుంటే, ఆ విరహాగ్నిజ్వాలల్లోపడి, మాడి కృంగిపోతానేమోనని...ఆమెనెన్ని విధాలపరీక్షించానో నీకెలా చెప్పాలి చంద్రా దానిక్కారణం జీవితంలో తొలిసారి ప్రేమ బావు Defeat కావటమే... కాని...శాంతి నీఅంతటి పిరికిదికాదు చంద్రా...శాంతిచాల మంచిది...సాహసి ఆత్మవిశ్వాసం కలది.

ఈకుష్టుసమాజానికి ఈప్రపంచానికి ఈసంఘపుకట్టుబాట్లకు ఎదురునిల్చి ఎదురొడ్డగల గుండెనిబ్బరం ధైర్యం శాంతికున్నాయ్

మాప్రేమాంకురం చిగురిస్తున్నప్పుడే 'చర్చి' ముందరనిల్చుని 'చంద్ర' లాగా మోసం చేయనని మాటివ్వగలిగింది శాంతి శాంత హృదయం ఎంత నిర్మలమైనదో అంత నిశ్చలమైంది. అంత విశాలమైనది. అంత మధురమైనది అంత సౌందర్యవంతమైనది.

[తరువాయి 21వ పుటలో]

## "లాస్ట్ లెటర్"

[18వ పుట నుండి]

శాంతి మీదున్న అనురాగం కొద్ది, నమ్మకంకొద్ది ఆమెనిలా పొగిడి వేస్తున్నాననుకునేవ్ చంద్రా పొగడ్తలు నాకు చాతకావు...వాస్తవాన్ని పొగడటంతప్ప...

నీనించి నేనుపొందిన 'షాక్' నించి బయటికిలాగి నాబ్రతుకు సుఖమయం చేయడానికి ప్రయత్నించి, కష్టపడి... విసిగిపోయు. . అయినా... ప్రయత్నించి...నన్ను రక్షించ గలిగే శక్తి శాంతికి తప్ప మరెవరికీ సాధ్యంకాలేదు చంద్రా.

శాంతి హృదయంనిండా ఎప్పుడూ మృదువుగా... మధురంగా అనురాగం—అమృతం ప్రవహిస్తూ ఉంటుంది. నా 'శాంతి'ని నీ కెలా అర్థం చేయించగల్ను చంద్రా...

రైలు పట్టాలకు ప్రక్కనే పచ్చ నిగడ్డిలో కూర్చుని వెన్నెల మసక వెలుతురులో నీకు ఉత్తరం వ్రాస్తున్నా. నన్నుదూరంనించి పరుగెత్తుకొస్తున్న 'రైలు' హెడ్ లైట్ల ఫోకస్ శాంతి Disturb చేస్తోంది. చాలసేపట్నించీ వాటిని చూస్తో వుంటే చిరాకెక్కువై ...కోపమొస్తోందినాకు ...

నీ వియోగంనించీ చీకటిని ప్రేమించడం నేర్చుకున్న నాకు'శాంతి సాన్నిధ్యం దొరికింతర్వాత చీకటంటే ఎంతో అసహ్యం...బోర్

కేవలం వెలుగుకావాలి ఇప్పుడు నాకు...

వెలుగు కోసం బ్రతుకుతున్నాన్నేను...

అలస్యమవుతోవుంటే బోరెక్కువౌతోంది...

రైలింకా దగ్గరికి రావట్లేదు...

ఆల్ రైట్...అంతదూరంనించి వొస్తోన్న రైలు నన్నుదాటిపోయేవరకూ నాపెన్నిలా కాగితంమీద కదులుతూనే ఉంటుంది ...

చదువు మానేశావుట పాపం..!

సారీ! చదువుమాన్పించారట కదూ...

అంత భయం...'భయానికి'...

బాగా కష్టపడి చదువుకుని 'డాక్టరమ్మా' వౌతావనుకున్నాను ఆకలల్లో...ఎంతో హాయిని ఆస్వాదించేను. కానీ నీజీవితం ఇలాఎడారి మయమై పోతుందనీ...ఆ మంగళ సూత్రంలోకీ ..బానిసత్వంలోకీ .. మర్యాదలోకీ ...నరకంలోకీ ... తిట్లలోకీ...శోకంలోకీ ..పొగలోకీ...బురదలోకీ... వెట్టిచాకిరిలోకీ నెట్టివేయబడి...అజ్ఞానంలోకి త్రోసివేయబడి ప్రశాంతతకూ, ఆనందానికీ, సౌభాగ్యానికీ, స్వప్నాలకూ... ఎంతో దూరంగా తరిమివేయబడ బోతున్నావని ఎన్నడూ ఊహించలేకపోయాను (ఇప్పుడుతప్ప)

ఏది ఏమైనా ఎక్కడెలాఉన్నా. నువ్వెప్పుడూ నవ్వుతూ కళ కళలాడుతూ హాయిగా సుఖంగా బ్రతకగలిగితే అంతేచాలు నాకు.

'శాంతి' నాకు తోడుగా ఉంటున్నప్పటికీ ఇప్పటికీ ఆ మెనుకూడా మరిపించివేస్తూ నన్ను బాధపెడుతోన్న నీఆలోచనల్లాగా నామూలంగా నువ్వుబాధపడకపోతే చాల సంతోషిస్తాను చంద్రా!

నిన్ను మరిచిపోవటానికి ఎంతో ప్రయత్నిస్తూనే ఉంటాను. కానీ నిశ్శబ్దంలో ఏకాంతంలో మౌనంలో 'నాలో' 'నా చంద్ర'ను పీడిస్తోనే ఉంటాను కుమిలిపోతోనేఉంటాను.

ఆ ఉన్మాదంలోనే ఎన్నోసార్లు నాకు 'శ్మశానం' స్వాగత గీతాలప వనాలను వినిపిస్తున్నట్లుతోచేది కాని నామీదకి ఆత్మీయతనీ మమతనీ ప్రేమాశిస్సుల్నీ ప్రసరిస్తోన్న నా 'శాంతి' నన్ను బ్రతుకిస్తోవొచ్చింది.

నన్ను మోసం చేయని చేయలేని శాంతికోసం శాంతి జీవితంలో సుఖం వికసించడంకోసం బ్రతుకుతున్నాన్నేను నాకోసం కానేకాకు మీఅనుబంధాల బలమైన బంధాలకోసం...

నేనో పెద్ద కవినికాను, రచయితను కాను...

నా భావాలనున్నందున్నట్లు చిత్రీకరించడానికి కాని నాఎదలోంచిపొంగి వొస్తోన్న ఆలోచనల తరంగాలు నన్ని 'లేఖ' రాయటంకోసం ప్రోత్సహించాయి.

నీలాగా ఎలాంటి పరిస్థితుల్లోనైన నా శాంతి నాకుద్రోహంచేస్తే మాత్రం నేను బ్రతుకడం కష్టం చంద్రా...

ఇంకేమని వ్రాయను చంద్రా?

వ్రాస్తూపోతే వ్రాస్తోనే ఉంది కలం...

స్థలాన్నందిసోనేఉంది కాయితం

నీ రెండుకళ్ళు చూస్తాయనే ఆరాటంతో అక్షరాలు త్వర త్వరగా జన్మిసోనే ఉన్నాయి. మాటల మాలికలు నీ కంఠాన్ని ఆలింగనం చేసుకోవటంకోసంపరితపిస్తున్నాయ్

నా ఆలోచనల మందిరాల్లో నిన్ను ప్రతిష్టించుకుని ఆరాస్తాధిమంటు న్నాయ్...

నా హృదయంలోంచి మాత్రం ఎవ్వాళ్ళనించో మోస్తోన్న బరువు దించేసినట్లు ఫీలవుతోంది. ఎప్పటికీ నీ కోసం నామస్తిష్కరవాటాలు... నా రెండు చేతులూ... నిరీక్షిస్తోనే ఉంటాయనే విషయం మాత్రం మరవకు.

నా ప్రక్కనించి రైలు ఎప్పుడో దాటి పోయినట్టే ఉంది. దూరం నించి అగుపడిన లైట్లు అదృశ్యమైనాయి. రైలు పట్టాలు నిట్టూర్పుల్ని విడుస్తున్నాయ్...

ఉత్తరం ముగించనా చంద్రా?

సెలవా మరి...?

నా ఈ 'లాస్ట్ లెటర్'ని సొంతం చదివితే నాకు సంపూర్ణ సంతృప్తి దొరుకుతుంది.

గుడ్ బై చంద్రా...

ఉంటాను మరి!...

ఇట్లు

సదా నిన్ను మరవనినీ...

---

# ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం

డి॥ మునసబుకోర్టులో

O. S. 112/71

E. P. 107/71

**Between:-**

బొల్లిన సుబ్బన్న — డి॥ హోల్డరు

And

బాగంటు భాస్కరరావు

జడ్జిమెంటు డెట్టర్

యీదిగువయి స్తిహోరు షెడ్యూలు దాఖలా జడ్జిమెంటు డెట్టరు తాలూకు స్తిరాస్తిపై కోర్టువారి ఎదుట పగలు 10 గం॥లు లగాయతు ది 5-6-1973 తేది బహిరంగముగా వేలం వేయుదురు. కావలసిన్ని వచ్చిపాడుకొన వచ్చును. కావలసిన్ని వివరములు వాది అడ్వకేటు శ్రీ పాలకుర్తి బులివీర్రాజు, పెద్దాపురం వారివద్ద తెల్సుకోవచ్చును.

షెడ్యూలు

పెద్దాపురం తాలూకా జగ్గంపేట సబురి॥లో చేర్ని గండేపల్లి గ్రామం తాలూకు Patta No 43 రీసర్వే నెం 418రు మా॥రాయ 22-55 ట్లులో తూర్పులో దక్షణం వైపు యక 3-50ట్లుకు హద్దులు.

తూర్పు:—నడ్పె గంగరాజువుల భూమి.

పడమర:—నెం 417రు బాగంటు వెంకటేశ్వరరావు గారిభూమి.

దక్షణం:-యీనెంబరులోని మిగిలిన భూమి.

వుత్తరం:-యీనెంబరులో బాగంటు వీరభద్రరావు గారిభూమి

సదరు హద్దులమధ్య యక 3-50 సెంట్లు హె 1-40ర్లు భూమిన్ని అందు నానావిధ ఫలవృక్షములు, మామూలు మార్గములు, యీజిమెంటు హక్కులు వగయిరాలు సహా వేలం కావలెను.

వాదికిమ్మతు రు 4000/-

P. B. Veerraju
Advocate

---

# "కవిని నేను"

...యస్. వి సత్యనారాయణ

శారీరక రోగాలకు
డాక్టర్ని కానునేను
మనిషి మనసునందువున్న
మలినంబును తొలిగింతును

ఉన్నవాడి అన్యాయపు
నిధులచేత నిండిఉన్న
భవనమ్ముల నిర్మించే
ఇంజనీర్ ని కానునేను

మానవతా మహాభవన
నిర్మాణం కోసం నా
శక్తులన్ని పంచియిచ్చు
శ్రమజీవిని, కవిని నేను

డబ్బుకొరకు గడ్డికరిచె
అవినీతిని చూడలేను
నిజాయితిని ప్రేమించే
నిరుపేదను, కవిని నేను

చీకటులను చూడలేక
వెలుగునందు మనజాలక
జీవితంలో భస్మబతికె
జీవుల్లో నేనొకడను

---

# అనుభవశాలి సలహా

...శాస్త్రి

అప్పుచేయకు గొప్పకోసం,
వారకాంతల మెప్పుకోసం.
అప్పుచేయకంతస్తు కోసం.
బొల్లుమితుల పొందుకోసం
అప్పుచేయకు భక్తికోసం
ముక్తినివ్వని భక్తికోసం.
అప్పుచేయకు అందరుండె,
ఆకశంలో విరలకోసం
అప్పుచేయకు సమాజంలో,
భగ్నమయ్యే భ్రమలకోసం.
అప్పుచేయకు నిప్పులాంటి,
ముప్పు తెచ్చే అప్పుచేయకు.